తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
బుధవారం 20 మార్చి 2024 | పేజీలు 8



# చక్ర "వడ్డీ" రియల్ "దందా"

### వడ్డీ వ్యాపారుల కొత్త మోసాలు
### అసలు దొంగలు ఏవరో.?
### అప్పు కోసం సెల్ డీడ్ చేస్తే... వడ్డీ కింద అస్తి మాయం
### చిన్న మధ్య తరహా రియల్ ఎస్టేట్ వ్యాపారులే లక్ష్యం
### సెల్ డీడ్ చేస్తే చాలు... ఏన్ని కోట్లు అయిన క్షణాల్లో రెడీ
### జెజె డెవలపర్స్ వ్యవహారంతో కొత్త కేసులు వెలుగులోకి...

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)











ఒకప్పుడు "అప్పిచ్చు వాడు వైద్యుడు... ఇప్పుడు అప్పు స్థిరాస్థికి ముప్పు" అన్నట్లుగా తయారు అయింది. అన్ని వ్యాపారాల్లో కంటే అధిక లాభాలు ఉంటాయని ఆశిస్తున్న చిన్న, మధ్య తరహా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బడా ఫైనాన్స్ వ్యాపారులతో చక్ర వడ్డీతో పెనుముప్పు అంటుకుంటుంది. ఇలా నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అస్తులే లక్ష్యంగా వడ్డీ పేరుతో వ్యాపారం చేస్తు ఏకంగా స్థిరాస్థి ఉన్నవారిని పూర్తిగా అప్పుల పాలు చేసి అ అస్తులను కాజేస్తున్నారు. ఇదేమిటీ అంటే అప్పు పేరుతో వడ్డీ అంటు ఏకంగా లక్షల రూపాయాల అప్పునకు కోట్ల రూపాయాల విలువైన స్థిరాస్థి (ఇళ్లు, స్థలాలు, భూములు) సెల్ డిడ్ చేసుకొని మరి తాతంగం నడుపుతున్నారు. చివరకు వడ్డీకి వడ్డీ అంటు చక్రవడ్డీ వేస్తు ఏకంగా అ స్థిరాస్థులను కాజేసి బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటున్నారు.

మిగతా 2లో..




# అవిశ్వాసం లేనట్లేనా...?

### డిసిసిబి అవిశ్వాసానికి అడ్డంకి...
### కోర్టు మెట్లు ఎక్కిన ఛైర్మన్
### ఒకటి, రెండు రోజుల్లో స్టే
### ఇంకా క్యాంపులోనే డైరెక్టర్లు
### చక్రం తిప్పిన "హస్తం" ఎవరిది.?

*నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్‌పై అవిశ్వాసం కలగానే మిగిలేలా ఉంది. జిల్లా కలెక్టర్ లేదా సంబంధిత శాఖ కమిషనర్ ఇవ్వాల్సిన అవిశ్వాస నోటీసులకు బదులు డిసిసిబిలోని ఒ సభ్యుడు అయిన డిసివో నోటీసు ఇవ్వడాన్ని ఛైర్మన్ సవాల్ చేస్తు కోర్టు మెట్లు ఎక్కడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఒకటి, రెండు రోజుల్లో కోర్టు స్టే ఇచ్చే అవకాశాలున్నాయి. ఇదిలా ఉంటే 19న హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈమేరకు ఉత్తర్వులను రిజర్వు చేసారు. ఇంతుకు కోర్టు ఏం ఉత్తర్వులు ఇస్తుందనేది ఉత్కంఠగా మారింది. కోర్టు స్టే విధిస్తే ఛైర్మన్ భాస్కర్ రెడ్డిపై అవిశ్వాసం లేనట్లేననే ప్రచారం ఊపందుకుంది. మరికొంత కాలం ఈ అవిశ్వాసం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి.*

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

### ఇది సంగతి...

బిఅర్ఎస్ ప్రభుత్వం మారిన వెంటనే డిసిసిబి ఛైర్మన్ భాస్కర్‌రెడ్డిపై డైరెక్టర్లు తిరుగుబాటు చేసారు. సాధారణ ఎన్నికల కంటే ముందు నుంచే ఈ వివాదం రాజుకుంది. దీనికి డిసిసిబి వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి పావులు కదిపినట్లు కొందరు డైరెక్టర్లు బహిరంగగానే చెప్పుకున్నారు. అయితే అప్పటికే శాసన సభ స్పీకర్‌గా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి కలుగజేసుక ోవడంతో వాయిదా పడిందని చెపుతున్నారు. కానీ అనుహ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో ఛైర్మన్‌పై వ్యతిరేకంగా ఉన్నవారు కాంగ్రెస్ పార్టీలో చేరి అవిశ్వాసానికి నోటీసు ఇచ్చారు. అయితే ఈ నోటీసుపై డిసివో శ్రీనివాస్ స్పందించి అవిశ్వాస తీర్మాణం కోసం తేది నిర్ణయించి



భాస్కరునికి చుక్కెదురేనా..?

అవిశ్వాసం వీగేందుకు ప్రయత్నాలు
ఎన్నికల నోటిఫికేషన్ సాకుతో ఒత్తిడి
క్యాంపులో ఉన్న డిసిసిబి డైరెక్టర్లు
"చేయి" ఇస్తున్న ఆ నేత ఎవరు.?
రాజీనామా యోచనలో భాస్కర్.?

మిగతా 2లో..

# అను'మతి'లేని తవ్వకాలు!

### అనుమతులు ఒక చోట తవ్వకాలు మరో చోట
### జరిమానా రాసి ఊరుకున్న అధికారులు
### ఫైన్ కట్టకుండా యథేచ్ఛగా అక్రమ దందా
### అక్రమార్కుల్లో మాజీ ఎమ్మెల్యే బావమరిది
### చోద్యం చూస్తున్న అధికారులు
### అధికారుల తీరుపైనా అనుమానాలు
### అదృశ్యమవుతున్న ప్రకృతి వనరులు

**మాక్లూర్, ప్రజాజ్యోతి, మార్చి 19**
పచ్చదనంతో కళకళలాడాల్సిన గుట్టలు కనుమరుగవు తున్నాయి.



మిగతా 2లో..



# ఎన్నికల సన్నద్ధత చర్యలు మరింత ముమ్మరం

### ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్, సీ.పీ
### పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, చెక్ పోస్టుల పరిశీలన

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 19:**
ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

మిగతా 2లో..

# అను'మతి'లేని తవ్వకాలు!

**(మొదటిపేజీ తరువాయి..)**

అనుమతులు ఒక చోట తీసుకుని తవ్వకాలు మరో చోట చేపడుతూ అటవీ సంపదను కొల్లగొడుతున్నారు.అక్రమంగా మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందాను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.భూమి లేని నిరుపేదలకు ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములను పంపిణీ చేసింది.అయితే కొన్నిచోట్ల సాగుకు యోగ్యమైనవి కాని మరికొన్ని చోట్ల సాగుకు పనికిరాని గుట్టలతో కూడిన భూమిని పంపిణీ చేశారు.మండలంలోని సింగంపల్లి శివారులో సర్వే నంబర్ 51/2 ప్రభుత్వ భూమిలో అక్రమ మొరం దందా యథేచ్ఛగా సాగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జేసీబీతో మొరం తవ్వకాలు చేపట్టి టిప్పర్లతో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వ భూముల నుంచి కానీ అటవీ ప్రాంతాల నుంచి కానీ చెరువుల నుంచి మొరం తీయాలంటే తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. అనుమతులు ఉన్న చోట కాకుండా మరో చోట తవ్వకాలు జరుపుతున్నారు.భూముల చదును పేరుతో అక్రమంగా మొరం తవ్వుతూ గుట్టల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. మొరం తవ్వకాలతో అడవుల కళ తప్పడంతో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

## ఏం జరుగుతోంది

రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోగా,ఎక్కడ పడితే అక్కడ వెంచర్లు వెలిశాయి. నిజామాబాద్ నగరంతోపాటు పరిసర గ్రామాల్లో వెలసిన వెంచర్లకు,గృహ నిర్మాణలకు మొరం అవసరం కావడంతో సింగంపల్లి ప్రభుత్వ భూమిపై వ్యాపారుల కన్ను పడింది. ప్రభుత్వ భూమిని తోడేస్తూ మొరం తవ్వకాలు చేస్తుండటంతో రాబోయే రోజుల్లో గుట్ట కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది. అక్రమ వ్యాపారులు జేసీబీ యంత్రాలతో పగలు, రాత్రి వేళల్లో గుట్ట మొరం మట్టిని తోడేస్తూ టిప్పర్ల ద్వారా వెంచర్లకు,గృహ నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క టిప్పరు లోడ్ మొరం మట్టికి రూ.2500 నుంచి రూ.3000 వరకు,దూరం ఎక్కువైతే అదనంగా మరో రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు.లక్షల రూపాయల్లో అక్రమార్జన చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుట్టని తోడేస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యే బామ్మర్ది,మాజీ సర్పంచ్ భర్తతోపాటు ఓ కల్లుబట్టి ముస్తేదార్ ఉన్నారనే ప్రచారం జరుగుతోంది.టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేసి పట్టుకోగా వే బిల్లులు ఉన్నాయంటూ వదిలేయడం గమనార్హం.ఒకే వే బిల్లును రోజంతా ఉపయోగిస్తున్నారు.

## ఫైన్ వేసినా కట్టని వైనం

అనుమతులు ఒక చోట తవ్వకాలు మరోచోట జరిపినందుకు గాను మరియు పేలుడు పదార్థాలు ఉపయోగించినందుకు గనుల శాఖ అధికారులు 89,22,900 రూపాయలు జరిమానా విధించినా కట్టకుండా తప్పించుకుతిరుగుతున్నాడు ఓ మాజీ సర్పంచ్ భర్త.ఫైన్ కట్టకుండా మళ్ళీ అదే వ్యక్తి దర్జాగా మొరం దందా చేయడం గమనార్హం. అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

## నిబంధనలు బేఖాతరు

ఒక చోట అనుమతులు తీసుకొని మరో చోట మొరం అక్రమ తవ్వకాలు చేపడుతూ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ గుట్ట భూమిలో మందు పాతర సామగ్రితో గుట్టలను పేల్చుతూ నిబంధనలు బేఖాతరు చేశారు.

## అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటాం

***తహశీల్దార్ షబ్బీర్***

అసైన్డ్ భూములు, చెరువు శిఖంల నుంచి మొరం తీయడం చట్టరీత్యా నేరం. అక్రమంగా తరలిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.అనుమతులు ఒక చోట తీసుకొని మరోచోట మొరం తవ్వకాలు జరిపితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

# ఆవిశ్వాసం లేనట్లేనా...?

**(మొదటిపేజీ తరువాయి..)**

నోటీసులు జారీ చేసారు. దీంతో సంబరాలు చేసుకున్న డిసిసిబి డైరెక్టర్లు క్యాంపునకు వెళ్లారు. ఈనెల 20న నిజామాబాద్‌కు తిరిగి వచ్చి 21న జరిగే ఆవిశ్వాస తీర్మాణ సమావేశానికి హాజరు కానున్నారు. ఏలాగైనా అవిశ్వాసం నెగ్గుతున్నామని, కొత్త ఛైర్మన్ ఎంపికకు సైతం కసరత్తు చేసుకుంటు న్నారు. ఇదంతా ఇలా ఉంటే మరోవైపు ఆవిశ్వాస తీర్మాణం నోటీసులపై డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి హైకోర్టు మెట్లెక్కారు. దీంతో కోర్టు సైతం ఒకటి, రెండు రోజుల్లో స్టే విధించే అవకాశాలు ఉన్నాయి. ఇదే జరిగితే ఆర్మూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై ఆవిశ్వాసం డ్రామా వ్యవహారంలా కొనసాగుతుందనే ప్రచారం కూడా ఊపందుకుంది.

## ఏం జరిగింది..?

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ భాస్కర్ రెడ్డిపై ఆవిశ్వాసానికి నోటీసులు ఇవ్వగా జిల్లా కలెక్టర్ లేదా సంబంధిత శాఖ కమిషనర్ నోటీసులు ఇవ్వాలి. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా జిల్లా కో ఆపరేటివ్ అధికారి (డిసిపి) శ్రీనివాస్ నోటిసులు ఇచ్చారు. దీనిపైనే అధికారులు చర్యలు చేపట్టారు. డిసిసిబిలో సాదారణ అధికారిక సభ్యుడు అయిన డిసిఓకు నోటీసులు ఇచ్చే అధికారం లేదని ఛైర్మన్ సవాల్ చేస్తున్నారు. అయితే ఈ తంతు అంతా కావాలనే ఉద్దేశ్య పూర్వకంగానే చేసారనే విమర్శలు సైతం ఉన్నాయి. దీనిపై కోర్టు ఏ విధమైన ఆదేశాలు ఇస్తుందోనని, తదుపరి చర్యలు ఏలా తీసుకోవాలనే ఆంశంపై అధికారులు మల్లాగుల్లాలు పడుతున్నారు. మరోపక్క 2020లో కొత్త ఉత్తర్వుల మేరకు డిసివోకు కూడా అధికారాలు ఉన్నాయని చెబుతున్నారు. ఏలాగు ఈనెల 21న తేది ఇవ్వడంతో డైరెక్టర్లు సైతం 15 మందికి పైగా పది రోజుల క్రితమే క్యాంపునకు వెళ్లారు. మెజారిటీ డైరెక్టర్లు అవిశ్వాసానికి మద్దతుగా నిలవడంతో ఎట్టి పరిస్థితుల్లో ఆవిశ్వాసం నెగ్గుతుందనే నమ్మకంతో ఉన్నారు. కానీ అనుహ్యాంగా ఛైర్మన్ భాస్కర్ రెడ్డి కోర్టు మెట్లు ఎక్కడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. అయితే దీనిపై ఆవిశ్వాసానికి నోటీసులు ఇచ్చిన డైరెక్టర్లు ఏలా స్పందిస్తారనేది వేచి చూడాల్సి వస్తుంది.

## చక్రం తిప్పిందేవరు.?

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ పదవిపై ఆవిశ్వాసం తీర్మాణం పెడితే ఏ స్థాయి అధికారి నోటీసులు ఇవ్వాలనేది అధికారులకు తెలియదా.? లేక ఏదైనా దురుద్దేశ్యంతోనే కావాలనే డిసివోతో నోటీసులు ఇప్పించారా అనేది అంతు చిక్కడం లేదు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి ఆవిశ్వాసం పెడితే ఏలాంటి ఇబ్బంది ఉండదని భావించిన డైరెక్టర్లు అదే ఏర్పాటు చేసుకున్నారు. కానీ జిల్లా కలెక్టర్ స్థాయిలో లేదా కమిషనర్ స్థాయిలో ఇవ్వాల్సిన నోటీసులలో ఏందుకు మార్పు జరిగిందనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇంతకు ముందే "ప్రజాజ్యోతి" దిన పత్రిక చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత "హస్తం" ఉండటంతోనే ఈ అడ్డదారిలో వ్యవహారం నడిపారనే ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా డిసిసిబి ఛైర్మన్‌పై ఆవిశ్వాసం లేనట్లేనని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కోర్టు ఆదేశాలు వెలువడితే కానీ అసలు సంగతి బయట పడేలా కనిపించడం లేదు సుమా.

# చక్ర "వడ్డీ"రియల్ "దందా"

**(మొదటిపేజీ తరువాయి..)**

కొందరు బాధితులకు అయితే ఈ భూములు అమ్ముకున్నట్లు కూడా తెలియడం లేదు. ఒకవేళ తెలిసిన "నీకు దిక్కున్న చోట చెప్పుకో" అంటు బెదిరింపులకు దిగుతున్నారు. ఇంత దీమా ఎందుకంటే మార్ట్‌గేజ్ చేసుకోని అప్పు తీసుకోవడం తీసుకోవడం అనావాయితీగా మారింది. అందుకని ఏకంగా సెల్ డీడ్ చేసుకోని బహిరంగ దాడికి దిగి మరి స్థిరాస్థులను అమ్ముకుంటున్నారు. అమ్ముకున్నప్పటికి అసలు, వడ్డీ పోనూ మిగిలిన నగదు అయిన ఇవ్వాలని అడిగితే ఖర్చుల కిందకు అయిపోయాయని అంటు అ మొత్తం సోమ్ముకు కూడా ఏగనామం పెడుతున్నారు. బాధితుల పరిస్థితులు, వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధిక వడ్డీకి అప్పులు ఇచ్చి స్థిరాస్థులను సెల్ డీడ్ చేసుకొని అనమాకుల పొట్ట కోడుతున్నారు. అలాంటి సంఘటనలు ఇప్పుడు నిజామాబాద్ నగరంలో కొకొల్లలుగా వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారిన జె జె డెవలపర్స్ వ్యవహారంతో మరిన్ని సంఘటనలు ఒకోకక్కటిగా వెలుగులోకి రావడం విశేషం.

## ఏందుకిలా..?

ఇటీవల వివాదస్పదంగా మారిన జెజె డెవలపర్స్ వెంచర్ వ్యవహారం ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్లో చర్చనీయాంగా మారింది. ఈ తాతంగంపై నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ కలుగజేసుకొని చర్యలు తీసుకోవడంతో ఇకోక అక్రమాల వ్యవహారం వెలుగులోకి వస్తుంది. భూ యాజమానుల నుంచి కోనుగోలు చేసిన భూమిని ప్లాట్లు చేసి అమ్మకానికి పెట్టారు. కానీ ఈ లేఆవుట్‌కు ఏలాంటి అనుమతులు లేవు. ఇంత వరకు బాగానే ఉన్న ఈ డబ్బులను భూయాజమానులకు కొంత మేరకు చెల్లించారు. కానీ కరోనా దెబ్బకు రియల్ ఎస్టేట్ కుదేలు అయింది. దీంతో అదే భూమిని చూపి అప్పులు తీసుకునేందుకు మార్కెట్లోకి అడుగు వేసారు. అప్పటికే అప్పు ఇచ్చిన వారికి ప్లాట్లు అమ్మినట్లు ముందుగానే చెప్పారు. లేఆవుట్ అనుమతి లేకుండా అమ్మడం జెజె డెవలపర్స్ తప్పు అయితే, అంతకు మించి విషయం తెలిసి కూడా అ ప్లాట్లను తానఖా పెట్లుకొని (సెల్ డీడ్ చేసుకోని) అప్పు ఇచ్చారు. ఇలా ఇటు జెజె డెవలపర్స్, ఫైనాన్సియర్స్ ఇద్దరి పూర్తిగా తప్పుడు ప్రక్రియనే. చట్ట విరుద్దంగా పని చేసి అనమాకులైన ప్లాట్లు కొన్నవారి నెత్తిన టోపి పెట్టె ప్రయత్నాలు చేసారు. ఇక్కడ ఈకోవలోనే డెవలపర్స్‌కు ఫైనాన్స్ చేసిన ఫైనాన్సియర్స్ ఏకంగా అ భూమిని కబ్జా చేసుకోని రియల్ వ్యాపారంలోకి అడుగు పెట్టే ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తుంది. దీని కోసం అసలుకు వడ్డీ, మళ్లీ వడ్డీకి వడ్డీ కలుపుకొని డెవలప్‌మెంట్ ఖర్చుల పేరుతో మొత్తానికి రూ.14 కోట్ల నుంచి రూ.30 కోట్లకు పైగా పెంచారని డెవలపర్స్ ఆరోపిస్తున్నారు. కానీ ఈ తంతును అడ్డం పెట్టి ఏకంగా ప్లాట్లు కోనుగోలు చేసిన వారిని బయటకు పంపే ప్రయత్నాలు చేసారు. అయినప్పటికి ఇరువురి మద్య వ్యవహారం కుదరకపోవడంతో విషయం రచ్చకు ఎక్కింది. లేదంటే సుమారు 60 మందికి పైగా రూ.10 కోట్లకు పైగా డెవలపర్స్‌కు డబ్బులు ఇచ్చిన బాధితులు చేసేది లేక ఆశలు వదులుకునే పరిస్థితులు ఏర్పాడ్డాయి. అప్పటికే 60 మంది బాధితుల్లో కొందరికి బెదిరింపులు రావడంతో వెనక్కి తగ్గారు. మరికొందరు అన్ని విధాలుగా అవకాశాలు ఉన్నా కట్టిన డబ్బు వెనక్కి వస్తే చాలు అన్నట్లు తయారు అయ్యారు. కానీ మరి కొందరు పట్టువిడవకుండా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌కు ఫిర్యాదు చేసారు. ఇలా అసలు తంతు బయటకు రావడంతో డెవలపర్స్ కొద్ది రోజులు కనపడకుండా పోయారు.

## సిపి చర్యలతో ముందుకు...

జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్‌లో ఫైనాన్స్ వ్యవహారాలపై పెద్ద మొత్తంలో ఫిర్యాదులు రావడంతో సిపి కల్మేశ్వర్ ప్రత్యేకంగా దృష్టిసారించారు. బాధితుల ఫజర్యాదు తీసుకున్న సిపి న్యాయపరమైన సలహాలు తీసుకోని డిచ్‌పల్లి పోలీసు స్టేసన్‌లో కేసు నమోదు చేసి డెవపర్స్, భూ యాజమానులకు శాఖాపరమైన నోటీసులు జారీ చేసారు. దీంతో కనిపించకుండా పోయిన డెవలపర్స్ బయటకు వచ్చి అసలు తాతంగం మొత్తం బయట పెట్టి రాతపూర్వకంగా ఇచ్చారు. నోటీసులకు స్పందించిన డెవలపర్స్ ఇచ్చిన సమాచారంతో వడ్డీ వ్యాపారుల అసలు సంగతి బయట పడింది. భూ యాజమానులు సైతం ఇందులో తమ వాగ్మూలం ఇచ్చినట్లు సమాచారం. మొదటి నుంచి ఏం జరిగింది, ఫైనాన్సియర్స్ డిమాండ్ ఏలా చేసారు. ఒకోక దఫాలో అమ్మిన ప్లాట్లను ఏలా రిజిస్ట్రేషన్ చేసుకున్నరానే వివరాలు బయట పడ్డాయి. ఇంత వరకు బాగానే ఉన్న ఇప్పటి వరకు కేసులో ఆరోపణలు ఎదుర్కోంటున్న డెవలపర్స్‌తో పాటు ఫైనాన్సియర్స్‌ను జత చేస్తారా.? లేదా.? అనేది ప్రశ్నార్థకంగా మారింది. పోలీసులు ఏలా చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## దొంగలు ఏవరు.? దోపులు ఏవరు.?

భూయాజమానుల సంగతి ఏలా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వెంచర్ చేసి డెవలపర్స్ ప్రభుత్వం నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లు విక్రయించడం మొదటి తప్పు. అయినప్పటికి అమ్మిన ప్లాట్లను ఏకంగా తానాఖా పెట్టి కోట్ల రూపాయాలు అప్పు తీసుకోవడం రెండో తప్పు. ఒకవైపు ప్లాట్లు అమ్మేసి వారి నుంచి డబ్బులు తీసుకున్న తర్వాత అవే ప్లాట్లను మళ్లీ ఫైనాన్సియర్‌కు రిజిస్ట్రేషన్ చేయడం అంటే ఎంత వరకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే అమ్మివేసిన ప్లాట్లలు అని తెలిసి కూడా వాటిని తానఖా (రిజిస్ట్రేషన్ చేసుకొని) పెట్టుకొని కొట్ల రూపాయాలు అధిక వడ్డీకి అప్పుగా ఇవ్వడంపై లెక్కకు మించిన అనుమానాలు వ్యక్తం అవున్నాయి. డెవలపర్స్, ఫైనాన్సియర్స్ కలిసి ఏకంగా కోనుగోలుదారులకు ఏగనామం పెట్టె పనిలో పడ్డారనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే ఇప్పుడు వ్యవహారం అంతా పోలీసుల చేతిలో ఉండటంతో చివరకు ఏం తెలుతుందనేది అందరికి ఉత్కంఠగా మారింది. చూద్దాం ఏం జరుగుతుందో మరి.

# బోరు మోటార్ బోర్డులో చెలరేగిన మంటలు....

- తప్పిన పెను ప్రమాదం...
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు....



రుద్రూర్, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) : విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన పెను ప్రమాదం తప్పింది.. రుద్రూర్ మండల కేంద్రంలోని 11వ వార్డు కర్రొల్ల గల్లీలో ఇనుప విద్యుత్ స్తంబానికి స్పార్క్ రావడం వలన ఇనుప స్తంభానికి ఉన్న బోరు మోటర్ బాక్స్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బోరు మోటారు బాక్స్ పూర్తిగా కాలిపోయింది. దింతో కాలనీవాసులు అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. విద్యుత్ స్తంభం ప్రక్కనే ఇల్లు ఉన్నాయని, తృటిలో పెను ప్రమాదం తప్పిందని కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పాత ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ అవేమి పట్టనట్లుగా విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పాత ఇనుప స్తంభాలను తొలగించే నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరువు

## అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం (ఏఐపీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ విమర్శ

సిరికొండ, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ ప్రజల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరువైందని ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం (ఏఐపీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ విమర్శించారు. మంగళవారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో గ్రేస్ ఫౌండేషన్ సౌజన్యంతో, ఏఐపీకేఎస్, పిఓడబ్ల్యు, ఏఐపీకేఎంఎస్, ఐఎఫ్టియు, పివైఎల్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉచిత మెగా వైద్య శిబిరం"లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు.... నేడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక రోగాలు, రుగ్మతలతో సతమతం అవుతున్నారని అన్నారు. ప్రజలు ఆర్థిక దోపిడీకి గురి అవ్వడమే కాకుండా, అనేక దీర్ఘకాలిక రోగాల వల్ల ఆర్థికంగా చాలా నష్ట పోతున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక రోగాలతోపాటు క్యాన్సర్ రోగం మహమ్మారిలా వ్యాపించడమే కాకుండా, ప్రజల ప్రాణాలను హరిస్తుందని అన్నారు. రోజు, రోజుకి క్యాన్సర్ మరణాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ప్రజలు క్యాన్సర్ పై అవగాహనా



పెంచుకోవాలని ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి. ప్రద్యుమ్నయ రెడ్డి, జనరల్ సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి లు మాట్లాడారు. క్యాన్సర్ పై ప్రజలు అవగాహనను పెంచుకొని, రోగాల నుండి బయట పడాలన్నారు. 300మంది రోగులు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని, 170మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు కూడా పూర్తి అయ్యాయని, మిగతా అందరికి పూర్తి వైద్య సేవలు అందజేస్తాం అన్నారు.మెగా ఉచిత వైద్య శిబిరంలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వి. గోదావరి,ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి. రమ,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రమేష్, ప్రజాసంఘాల నాయకులు ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి, బి. బాబన్న,ఈ. రమేష్, ఈ. జమున, ఆర్. పుష్పలత, బి. కిషోర్,ఎండి. అనిస్, ఎస్. కిశోర్, బి. బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమం...



రుద్రూర్, మార్చ్ 19 (భారతి న్యూస్) : రుద్రూర్ మండల కేంద్రంలో గల శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు రామ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ అధ్యక్షులు వీరేష్ సెట్ తెలిపారు. మంగళవారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే భగవద్గీత ప్రవచనం ఉంటుందన్నారు. రెండవ రోజు కుంకుమార్చన, శ్రీ రామాయణ ప్రవచనం, చివరి రోజు హోమము, అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాము శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు గెంటిల సాయిలు, కర్క అశోక్, దర్జీ గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైను సన్మానించిన బీఆర్ ఎస్ నాయకులు...



రుద్రూర్, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జి. అప్పారావును మంగళవారం మండల బీఆర్ ఎస్ నాయకులు మార్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారోజీ గంగారాం, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరుగంటి బాలరాజు, విండో చైర్మన్ బద్దం సంజీవ్ రెడ్డి, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపెద వృద్ధ దాంపతుల అంతక్రియలకు ఆర్ధిక సహాయం

బోధన్ ,,మార్చ్ 19(ప్రజా జ్యోతి ) బోదన్ మండలం అమ్దాపూర్ గ్రామానికి చెందిన బాబయ్య,పోచమ్మ అనే నిరుపేద దంపతులు ఆర్థిక ఇబ్బందులు తాళలేక నిజమాబాద్ లోబిక్షయటన చెస్తు జివిస్తున్నరు ఆర్థిక ఇబ్బందులు తట్టుకొలేక మంగళ వారం రొజు నిజామాబాద్ దగ్గర కాలవ



లో తాడుకట్టుకొని దూకి ఆత్మహత్య కు పాల్పడి చనిపోయారు.ఇట్టి నిరుపేద దంపతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి అంత్యక్రియలకు నేడు BRS మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్ గారు 5000/- అయిదు వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# ఎన్నికల సన్నద్ధత చర్యలు మరింత ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం బాల్కొండ, ఆర్మూర్ శాసనసభ నియోజకవర్గ కేంద్రాల పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల సన్నద్ధతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాల్కొండ శాసనసభ సెగ్మెంట్ కు సంబంధించి భీంగల్ పట్టణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల సామాగ్రిని భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లుగా వినియోగించే ప్రభుత్వ జూనియర్ కళాశాల గదులను కలెక్టర్, సీ.పీ సందర్శించారు. అదేవిధంగా ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాలు, ఫైర్ అలారమ్ వంటి వాటిని బిగించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ, వాటి పంపిణీకి వీలుగా చేపట్టాల్సి ఉన్న చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతకుముందు ఆర్మూర్ సెగ్మెంట్ పరిధిలోని కమలానెహ్రూ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో గల 73 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో సగటున సుమారు 76 శాతం పోలింగ్ జరుగగా, 73 వ పోలింగ్ స్టేషన్ పరిధిలో మాత్రం అతి తక్కువగా కేవలం 55 శాతం ఓటింగ్ మాత్రమే నమోదు కావడంతో అందుకు ఏమైనా ప్రత్యేక కారణాలు ఉన్నాయా అని కలెక్టర్ స్థానిక అధికారులను ఆరా తీశారు. పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్లలో చైతన్యం పెంపొందించాలని సూచించారు. ఓటింగ్ శాతం తగ్గడానికి ఏదైనా ప్రత్యేక కారణాన్ని గమనిస్తే, దానిని అధిగమించేందుకు ఇప్పటినుండే క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. కాగా, ఎన్నికలలో ప్రలోభాలను నిరోధించేందుకు వీలుగా నెలకొల్పిన చెక్ పోస్టులను సైతం కలెక్టర్, సీ.పీ క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెర్కిట్ శివారులో గల చెక్ పోస్టుతో పాటు, బడా భీంగల్, కమ్మరపల్లి శివారులోని చెక్ పోస్టులను తనిఖీ చేశారు. నిరంతరంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని సీ.పీ కల్మేశ్వర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్మూర్ ఏసీపీ జి.బస్వారెడ్డి, ఏ.సీ.పీ విష్ణుమూర్తి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న డాక్టర్ కవిత రెడ్డి

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 19: భూమి, ఆకాశము సముద్ర గర్భంలో అన్నిరంగాలలో నేడు పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని ప్రముఖ మహిళ వైద్యురాలు డాక్టర్ కవిత రెడ్డి అన్నారు ఈరోజు పట్టణంలోని ప్రగతి నగర్ ఉషోదయ మహిళా డిగ్రీ కాలేజీలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక కార్యక్రమం




%జీఎం% జాతీయ నాయకులు డాక్టర్ రామ్మోహన్రావు అన్నారు. శాస్త్రీయంగా ఆలోచిస్తూ ,మూఢవిశ్వాసాలను నమ్మకుండ మహిళలు ముందుకెళ్లాలని కోయెది నర్సింలు అన్నారు .అనంతరం డాక్టర్ కవితరెడ్డి కి డాక్టర్ రామ్మోహన్

జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ కవితా రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలు తెలుసుకోవాలని ,తన కాళ్లపై తాను నిలబడి శారీరకంగా ,మానసికంగా దృఢంగా, ధైర్యంగా మహిళలు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. %జీఎం% రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు మాట్లాడుతూ ఓటు హక్కును మహిళలు వినియోగించుకోవాలని రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని ,అప్పుడే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని నర్రా రామారావు అన్నారు చదువు అంటే మూడో కన్ను అని,చదువుకుంటే విజ్ఞానం పెరుగుతుందని మంచి ,చెడులు తెలుస్తాయని ప్రతీది ప్రశ్నించాలని

రావు లకు సన్మానించడం జరిగింది.కళాకారులు సిర్పలింగం బృందం పాటలు ఆలపించారు. ఉషోదయ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉమెన్ రైట్స్ రాష్ట్ర pro ప్రమోద్,శ్రీనివాస్,సిర్పలింగం,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ వార్డ్ జోన్ -1ను ఆకస్మిక తనిఖీ చేసిన-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 19:** దుబ్బ నాందేవాడ 36వ డివిజన్ లో ఉన్న జోన్ -1 పారిశుద్ధ వార్డ్ ను ఈ రోజు ఉదయం 5 గంటలకు ఇందూర్ లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారులి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది, పారిశుద్ధ కార్మికుల హాజరు రికార్డు,మున్సిపల్ బిల్స్ తదితర రికార్డ్స్ పరిశీలించిన అనంతరం 43,36 డివిజన్ లో పర్యటించి కార్మికుల పనితీరు , డ్రైనేజ్ చెత్త సేకరణ పనులను పరిశీలించిచడం జరిగింది, అనంతరం ధన్ పాల్ గారు మాట్లాడుతు నాందేవాడ జోన్ -1 పారిశుద్ధ వార్డ్ లో మొత్తం కార్మికులు 180 పైన ఉన్నారని, ఈ రోజు 126 మంది హాజరు శాతం రికార్డ్స్ లో ఉందని తెలియజేసారు,మిగతా వార్డ్స్ కూడా త్వరలో తనిఖీ చేస్తానని శానిటేషన్ విషయంలో కార్మికులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలనీ, నగరంలో ఉన్న ప్రతి కాలనీని పరిశుభ్రంగా చేసే బాధ్యత మన పైన ఉందని ఆరోగ్యావంతమైన జీవితం గడపడానికి పరిశుభ్రత చాలా ముఖ్యం అని గుర్తు చేస్తూ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని,తప్పు చేసే అధికారులను క్షమించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్,వార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు పై దాడి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 19 :** అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యం బెల్టుషాపులపై దాడి చేసినట్లు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు రెంజల్ మండలంలోని కల్యాపూర్ గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న దానిపై దాడి చేసి మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు బెల్ట్ షాప్ పై దాడి చేయగా 25 బాటిలను స్వాధీనం చేసుకొని గాండ్ల కృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా మద్యాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## బెల్ట్ షాపు పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 19** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు బెల్ట్ షాపు పై దాడి చేసి మద్యం బాటిల్స్ ను సీజ్ చేయడం జరిగింది.ఈ దాడిలో 123.250 లీటర్ల విలువ 30210 రూపాయలు ఉంటుందని తెలిపారు. లిక్కరు బాటిళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమ్మిత్తం మాక్లూర్ ఠాణాలో అప్పగించమని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ దాడిలో సుదర్శన్,లక్ష్మన్న,అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 19:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ కళాశాల సెమినార్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉమెన్ సెల్ డైరెక్టర్ డా. ఎం. భ్రమరాంబిక అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లావణ్య సూపర్ ఇండెంట్ ఆఫ్ పోలీస్ ( సిఐడి )హైదరాబాద్ హాజరై మహిళలందరూ వర్తమాన సమాజం పట్ల, సాంకేతిక సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఎదురయ్యే సమస్యలన్నీటిని పరిష్కరించాలన్నారు. ప్రధానంగా స్త్రీలందరూ ఆర్థిక పరిపుష్టి కలిగి ఉండాలన్నారు. ఆర్థిక పరిపుష్టితోనే స్త్రీలకు స్వేచ్ఛ ఉంటుందని స్త్రీలందరూ ఉద్యోగ ఉపాధిలో స్థిరపడాలని పేర్కొన్నారు. నేటికీ భారతదేశంలో మహిళలకు అన్ని రంగాలలో విశిష్టమైన గుర్తింపు ఉన్నదని వ్యాపార రంగంలో రాజకీయరంగంలో విద్యా వైద్య రంగాలలో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ నేటికీ ఆధునిక యుగంలో సగటు మహిళలు అనేక ఆటుపోట్లు



ఎదురుకోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రత్యేక అతిధులుగా,తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి, ప్రొఫెసర్ నసీం, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ హారతి గారు హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన బోధన బోధనేతర మహిళ సిబ్బంది కి విద్యార్థినిలకు బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు

**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 19:** ఆర్మూర్ పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటూన్నారు. తాజాగా ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లతో పాటు ప్రస్తుత కౌన్సిలర్లు కొందరు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర కో అపరేటివ్ సంస్థ చైర్మన్, నిజామాబాద్ డిసిసి మానాల మోహన్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ ఆర్మూర్



మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినిత పవన్, మాజీ చైర్మన్ సంజయ్ సింగ్ స్వాతి బబ్లు, ప్రస్తుత మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బాదం రాజ్ కుమార్, తాటి హనుమాన్లు, ఎస్సార్ సుజాత రమేష్, మాజీ కౌన్సిలర్లు జో శ్రీనివాస్, బోండ్ల సంతోష్, మాజీ సర్పంచ్లు కొంగి సదాశివ్, సాయినాథ్ గౌడ్, ఆర్మూర్ బిఆర్ఎస్ నాయకులు కొట్టాల మోహన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ సర్పంచ్ జ్యోతి మారుతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు భాయ్, చిట్టి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామం లో పశువులకు గాలికుంటు వ్యాధినిరోధక టీకాలు పంపిణీ

### ...అసిస్టెంట్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి

**నసురంల్లాబాద్: మార్చ్ 19, ప్రజా జ్యోతి,** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల పరిధిలోని మైలారం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు సుమారు ఆవులకు, గేదెలకు కలిపి మొత్తం 145 పశువులకు గాలికుంటు టీకాలు పంపిణీ చేయడం జరిగిందని, అసిస్టెంట్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి, పశు సమృద్ధి శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రతిరోజు మండలంలోని ఆయా గ్రామాలలో ఉంటుందని పశు పెంపకం దారులు ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను కచ్చితంగా తమ పశువులకు వేయించాలని పశు వైద్య శాఖ వైద్యులు తెలిపారు.కార్యక్రమంలో. అసిస్టెంట్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి, డాక్టర్ తుకారాం, బాబయ్య, శ్రీనివాస్, సహాయ పశువైద్యులు,గోపాల మిత్రులు సాయిలు యాదవ్, పశుపెంపకందారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్నులను 100% పూర్తి చేయాలి

### - డి ఎల్ పి ఓ సాయిబాబా



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 19 :** గ్రామాలను అభివృద్ధి చెందాలంటే ఇంటి పన్నులు 100% పూర్తి చేయాలని డి.ఎల్.పి.ఓ సాయిబాబా సూచించారు. మంగళవారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు 100% వసూలు చేయాలని, వాటితో గ్రామ అభివృద్ధికి నిధులను ఖర్చు చేయాలన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేసేందుకు గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. పంచాయతీకి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పొందుపరచాలన్నారు. ఈ సమావేశం లో ఎంపీ ఓ గౌస్ ఉద్దీన్ పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, రాఘవేందర్, శ్రీకాంత్ ,సాయిలు, నవీన్, సుమన్, సునీల్, రాజు, రాణి, రజని, గౌతమి, అమ్రిన్, శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

## లితెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని బి.పి. ఎడ్ మొదటి మరియు మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు మార్చ్ 26 నుండి ప్రారంభం

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 19:** తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో బి.పి.ఎడ్ మొదటి మరియు మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఈనెల 26 నుండి ప్రారంభమై 30 తేదీ వరకు జరుగుతాయని పరీక్షలు నియంత్రణ అధికారిని ఆచార్య.ఎం.అరుణ గారు తెలిపారు. టైం టేబుల్ వివరాల కోసం www.telanganauniversity.ac.in

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చెర్మెన్ కి ఘన సన్మానం



**సిరికొండ, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ నాయకులు,సిరికొండ గ్రామ వాస్తవ్యులు,మృదు స్వభావి టి పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ అందాన్ మంగళవారం స్వగ్రామం సిరికొండ రావడంతో మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఉర్దూ అకాడమీ చెర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన నుండి ఇంతవరకు మండలానికి,తన స్వ గ్రామానికి మొట్టమొదటి సారి రావడం తో కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ,ఘన స్వాగతం పలికారు. గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ,అనేక పదవులు చేపట్టిన తాహెర్ మంచితనమే ఈ రోజు చెర్మెన్ గా నిలబెట్టిందని అంబరు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అన్నిగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 22న పోస్ట్ కార్యాలయంలో ప్రత్యేక మేళా.

**నసురుల్లాబాద్: మార్చ్ 19, ప్రజా జ్యోతి,** నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని పోస్టల్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీన ప్రత్యేక మేళా నిర్వహించనున్నట్లు బిపిఎం రవి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 22న ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కేంద్ర ప్రభుత్వం పోస్టు కార్యాలయం ద్వారా అందిస్తున్న టాటా ఏఐజి తక్కువ ప్రీమియంతో అధిక భీమా కవరేజీ పథకాలను గురించి వివరించడం జరుగుతుందన్నారు.



అదేవిధంగా కేవలం 520 రూపాయలకు 10 లక్షల బీమా కవరేజీ ప్రతి 18 నుండి 65 సంవత్సరాల వయసుగల వ్యక్తులకు కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన యువతి యువకుల నుండి 65 సంవత్సరాల లోపు వయసు గల వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిపిఎం రవి సూచించారు.